# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 19 ఏప్రిల్ 2025

DIGITAL EDITION




# వైద్యులకు ప్రత్యేక అభినందనలు

ప్రజా గొంతుక డెస్క్ పండగరోజు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాలు కాపాడిన సంఘటనగా ఓ ఉదంతం రాష్ట్రంలో వెలుగులోకి వచ్చింది. విశాఖపట్నం వాసి హేమంత్ (22) అనే యువకుడు గత నెల 29న షిరిడి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండటంతో కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే పరిస్థితి విషమంగా ఉందని చెప్పి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు హేమంత్‌ను అడ్మిట్ చేసుకోలేదు. ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు హేమంత్‌ను ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సెలవు రోజు అయినప్పటికీ జనరల్ సర్జరీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రంగా అజ్మీరా, డాక్టర్ విక్రమ్ నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే పరీక్షలు నిర్వహించి పేగులో రంధ్రం ఏర్పడినట్లు గుర్తించారు. అత్యవసరంగా శస్త్రచికిత్స చేసి వ్యర్థ పదార్థాలను తొలగించి, పేగులో రంధ్రాన్ని ట్రీట్ చేశారు. పది రోజులు చికిత్స అనంతరం హేమంత్‌ను డిశ్చార్జ్ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల ఖర్చుతో జరిగే చికిత్సను ఉచితంగా చేసి, ప్రాణాలను కాపాడిన ఉస్మానియా వైద్యులపై ప్రస్తుతం ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సూపర్ స్పెషాలిటీ సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రంగా అజ్మీరా సూచించారు.ఈ విషయమై జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన.. నేను రానుబిడ్డో సర్కారు దవాఖానాకు అన్న నానుడిని తిరగ రాసి%ౌ% ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తలచుకుంటే, అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని రుజువు చేసి%ౌ% ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రంగా అజ్మీరా, డాక్టర్ విక్రమ్ బృందం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేస్తున్న ప్రతి ఒక్క వైద్యుడు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని తెలుపుతూ.. వారికి నా ప్రత్యేక అభినందనలు అంటూ రాసుకొచ్చారు.

# సోనీ కంపెనీతో ఒప్పందం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాజధాని హైదరాబాద్లో అధునాతన సౌకర్యాలతో కూడిన ప్రపంచస్థాయి ఫిలిం సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.జపాన్ పర్యటనలో భాగంగా గురువారం టోక్యో నగరంలో సోనీ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయాన్ని రేవంత్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సోనీ కంపెనీ ప్రతినిధులతో సీఎం మాట్లాడుతూ, ఎండ్ టు ఎండ్ సామర్థ్యాన్ని కలిగిన అత్యాధునిక ఫిలిం సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిశారు.సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న నూతన కార్యక్రమాలను కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. సోనీ ఉత్పత్తులతో పాటు వాటి పనితీరును ముఖ్యమంత్రి బృందానికి వివరించారు. అనంతరం క్రంచైరోల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది.




# 'గ్రూప్ 1 పరీక్షను రద్దుచేయాలి'

ప్రజా గొంతుక డెస్క్ గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయన్నారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకం లేమి తేటతెల్లమైందని లేఖలో ప్రస్తావించారు."ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించింది. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయం. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం తెరపైకి వచ్చింది" అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.






# ప్రభుత్వాన్ని పడగొడుతామంటే ఊరుకుంటామా?

ప్రజా గొంతుక డెస్క్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ - బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ధరణి దళారులు, గులాబీ పార్టీ గులాములు ఇచ్చే డబ్బుతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని పడగొడితే మీరు ఊరుకుంటారా? అని మంత్రి పొంగులేటి ప్రశ్నించగా ఊరుకోం అని ప్రజల నుంచి స్పందన వచ్చింది. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయానికి అనుసంధానించే టోల్ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తామన్నారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్రప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# బెట్టింగ్ యాప్‌లపై అన్వేష్‌కు లోకేష్ రిప్లై

## యాంటీ బెట్టింగ్ పాలసీ తెస్తామని హామీ !

ప్రజా గొంతుక డెస్క్ యూట్యూబర్ నా అన్వేషణ.. అన్వేష్ గురించి తెలియని వారు తక్కువగా ఉంటారు. ముఖ్యంగా సోషల్ మీడియాను ఫాలో అయ్యే వారందరికీ ఆయన బాగా పరిచయం.ప్రపంచంలోని అన్ని దేశాలను తిరుగుతూ ఉంటారు. ఆ విశేషాలను చెబుతూ అందర్నీ ఆకట్టుకుంటారు. ఎన్నికల సమయంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు రాజకీయంగానూ వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆయన తన అన్వేషణతో పాటు బెట్టింగ్ యాప్లపై కూడా పోరాటం చేస్తున్నారు. చాలా కాలంగా బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్న తోటి యూట్యూబర్లపై ఆరోపణలు చేస్తూ వస్తున్నారు.తాజాగా ఆయన గోవిందా పేరుతో ఓ బెట్టింగ్ యాప్ ఉందని.. దానికి తమన్నా ఇంకా చాలామంది ప్రముఖులు, టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వెబ్సైట్ లలో ప్రచారం చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని పవన్, లోకేష్లను ఓ వీడియోలో కోరారు.వీడియోను లోకేష్ చూశారు. వెంటనే స్పందించారు. ఈ బెట్టింగ్ యాప్లపై దీర్ఘ కాల చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అందుకే యాంటి బెట్టింగ్ పాలసీ తీసుకు వస్తామని హామీ ఇచ్చారు.






# రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుతారు

ప్రజా గొంతుక డెస్క్ బిజెపి నేతలు రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుతారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడార..?అని ప్రశ్నించారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా..? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. బీజేపీకి అభివృద్ధి పట్టదు అన్నారు.మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో బీజేపీకి స్పష్టత లేదు. బీజేపీ నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు.

# బాలికల అభ్యున్నతికి భరోసా కల్పిస్తున్న కేజీబీవీలు

కస్తూర్బాలో నేటి నుంచి ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు అమ్మాయిల వ్యక్తిత్వ వికాసానికి బాటలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



అమ్మాయిల ఉన్నత విద్యకు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ విద్యాలయాలు బాలికలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందిస్తూ, బాలికల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయి. పేదరికం లేదా ఇతర కారణాల వల్ల చదువు మానేసిన బాలికలకు కేజీబీవీలు ఉన్నత విద్యకు సురక్షితమైన రహదారులుగా మారుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మరింత బలోపేతం చేసేందుకు నేటి నుంచి ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు గురువారంతో ముగియడంతో శుక్రవారం నుండి ఈ నెల 23వ తేదీ బుధవారం ఈ విద్యా సంవత్సరం చివరి రోజు వరకు వారం రోజుల పాటు బాలికలకు రోజుకో కార్యక్రమం నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, అన్ని కేజీబీవీలో శుక్రవారం నుండి ప్రారంభించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మొత్తం 4000 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు.చదువుతోపాటు సంస్కృతిక, యోగసాధన, వ్యక్తిగత నైపుణ్యాల వంటి కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నారు. ఆరు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ఉపాధ్యాయినిలకు దిశా నిర్దేశం చేశారు.మొదటి రోజు శుక్రవారం కార్యక్రమాల ప్రణాళికపై సమావేశం నిర్వహించి, విద్యార్థినులను సమాయత్తం పూర్తి చేశారు.రెండో రోజు శనివారం బాలికలకు నచ్చిన, ఇష్టమైన కథలను తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో రాయడం, చదవడం చేయిస్తారు.మూడో రోజు ఆదివారం విద్యార్థినులు స్పోకెన్ ఇంగ్లిషు, పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమం కింద తమను తాము పరిచయం చేసుకోవడంతోపాటు తల్లిదండ్రులను పరిచయం చేయడం చేస్తారు.నాలుగో రోజు సోమవారం అమ్మానాన్నలకు తెలిసేలా విద్యార్దినులు ఆకాంక్షలను చదివి వినిపించడం, తల్లిడండ్రుల ఆకాంక్షలను తెలుసుకుంటారు.అయిదో రోజు మంగళవారం ఇప్పటి వరకు కేజీబీవీల్లో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారి స్ఫూర్తిగా థలు, ఆత్మగౌరవ కార్యకలాపాలు గురించి ఉపాధ్యాయినులు వినిపిస్తారు.ఆరో రోజు బుధవారం జీవిత నైపుణ్యాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తారు. సురక్షితమైన, బాధ్యతయుతమైన ప్రవర్తన బాల్య వివాహాలపై స్కిట్ల రూపంలో అవగాహన కార్యక్రమంతో పాటు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తారు. అదే రోజు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థినుల చదువుల్లోని ప్రగతిని వివరిస్తారు.ఈ విద్యా సంవత్సరం ముగింపు పలుకుతూ 24వ తేదీ నుండి వేసవి సెలవులను ప్రకటిస్తారు. బాలికల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం....జిల్లాలోని కేజీబీవీల బాలికల సమయం వృథా గాకుండా, రోజూ నిర్వహించే కార్యక్రమాలు వారి అభ్యున్నతికి బాటలు వేసేలా ఉన్నాయి. స్వతహాగా వారు స్ఫూర్తి పొందేలా, మిగిలిన విద్యార్థినుల స్ఫూర్తిగాథలతో వారు ముందుకు నడిచేలా కార్యక్రమాలు ఉంటున్నాయి. ఇవి ప్రవేశాల పెంపుతో పాటు, సమాజంలో బాలికలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా కూడా ఉపయోగపడనున్నాయి.శోభారాణి, జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారిణి నాగర్ కర్నూల్అమ్మాయిల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలాకేజీబీవీలో బాలికలను చదువులపై ఆసక్తిని పెంచడంతోపాటు, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు బాలికలకు ఇలాంటి కార్యక్రమాలు ఇంతగానో ఉపయోగపడతాయి.పాఠశాల స్థాయిలోనే ప్రతి అంశాన్ని తెలుసుకోవడం ద్వారా బాలికలు జీవితంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం నేర్చుకోవాలనే తపన ఆసక్తి పెంపొందుతుంది. ఏ. రమేష్ కుమార్, డిఇఓ నాగర్ కర్నూలు

## హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ప్రారంభోత్సవ

ప్రజా గొంతుక ఏప్రిల్ 18 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని డిండి రోడ్డు, గ్రామీణ బ్యాంక్ ప్రక్కన హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ప్రారంభోత్సవ ముఖ్య అతిథిగా హాజరై,హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి రామాంజనేయులు భార్య ఇందిరమ్మకు శు భాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం షాప్ యాజమాని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ,నాణ్యమైన మందులు ఇచ్చి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్,గోవింద్ యాదవ్,సర్వయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు పాప నాయక్, సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,యువ నాయకులు వాక్డావత్ రమేష్ నాయక్,కృష్ణమూర్తి,సైదులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండలం మల్లవరం రొంపి మల్ల గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను రెండో రోజు విజయవంతంగా చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బాల సౌజన్య మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు విధ్వంసకరమైనటువంటి పాలన ఈ దేశానికి అవసరం లేదని భారతదేశం స్వతంత్రం రావడం కొరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు ఎంతోమంది వీరులను కోల్పోయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చేపట్టడంజరిగిందని ఆనాటి ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆ తరువాత ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ పివి నరసింహారావు మన్మోహన్ సింగ్ ల వంటి వారు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టడం అలీన విధానం గరీబీ హటావో పారిశ్రామికీకరణ వ్యవసాయ విధానాలతో దేశంలో ఉన్న పేదరికం తరిమే విధంగా వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల్లో అభివృద్ధిని చేపడితే మతతత్వ పార్టీలు అటువంటి పనులు చేయకుండా ఈరోజు కేవలం మతం ముసుగులో విభజించి పాలించు అనే విధంగా గాంధీని చంపిన గాడ్సేని పూజిస్తున్న అసలైన సంఘవిద్రోహులు దేశభక్తి లేనటువంటివారు ఇటువంటి విధానాలు పాటించేవారు మాత్రమేనని వారికి అధికారమే పరమావిది గా హిందూ ముస్లింల మధ్య హిందూ క్రిస్టియన్ల మధ్య మత ఘర్షణలో ఆందోళనలు రేగే విధంగా కాషాయ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అటువంటి విధానాలు ఈ సమాజానికి పెను ప్రమాదమని దేశాన్ని సమైక్యంగా ఉంచే లౌకికత్వం ఫెడరల్ విధానాన్ని పాటించే కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇవ్వగలుగుతుందని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేసుకుని సమాజానికి ఎటువంటి పరిపాలన అవసరమో ఆ విధంగా అందిస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు మండల మహిళా అధ్యక్షురాలు దుర్గాభవాని గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల కృష్ణారెడ్డి కొంగర వెంకటేశ్వరరావు రొంపి మల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ షేక్ మదార్ మాజీ సర్పంచ్ తడికమల్ల ప్రభాకర్ రావు గూడూరు సత్యనారాయణ రెడ్డి దూదేకుల జానీ కృష్ణ బాలు చిరంజీవి మరియు గ్రామ శాఖ అనుబంధ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తోమాలపల్లి లో కుక్కల బెడద

ప్రజా గొంతుక పెబ్బేరు :

పెబ్బేరు మండలం తోమాలపల్లి వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా విహరిస్తూ భయంకరంగా అరుస్తూ వీధుల్లో పరుగులు తీస్తూ ఎవ్వరిని పడితే వారిని కరవడం చేస్తున్నాయి. కుక్కలను పట్టుకపోవాలని తోమాలపల్లి ప్రజలు కోరుతున్నారు.



## గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం మడుపల్లి ఆర్.సి.యం చర్చి నుండి బయ్యారం ఆర్.సి.యం చర్చి వరకు సిలువ మార్గం ఖమ్మం మేత్రాసనం, బయ్యారం విచారణలో పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే) సందర్భంగా బయ్యారం విచారణ గురువులు ఫాదర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సిలువ మార్గం మరియు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను పొందిన పాటులను గూర్చి తెలియజేస్తు మడుపల్లి ఆర్.సి.యం చర్చి నుండి బయ్యారం ఆర్.సి.యం చర్చి వరకు సిలువను మోస్తూ సిలువను ఆరాధిస్తూ ప్రదర్శనగా బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు.ఏసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ క్రీస్తును ఆరాధిస్తు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి వారి పట్ల ప్రేమ గౌరవంతో ఉండాలని శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు.ఈ యొక్క సిలువ మార్గంలో బయ్యారం విచారణ పరిధిలో గల బయ్యారం మడుపల్లి దేశినేనిపాలెం మహాదేవపురం ఇల్లూరు అల్లీనగరం గోవిందాపురం గ్రామాల దీక్షాపరులు సంఘస్తులు మరియు సంఘ కాపరులు చిలకబత్తిని కిరణ్ చిలకబత్తిని కళ్యాణ్ గుంజా సునీల్ విశ్వాసులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

వేసవి కాలం కావడంతో రక్తం దొరకక చిన్నారుల ఇబ్బందులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..
కామారెడ్డి ప్రజగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.







కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ల సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో 400 మందికి పైగా చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వేసవికాలం కావడంతో రక్త నిల్వలు తగ్గిపోవడం వలన 15 రోజులకు కావలసిన ఒక యూనిట్ రక్తం 30 రోజులు గడిచిన దొరకడం లేదని వీరిలో చాలామంది హైదరాబాద్, నిజామాబాద్ కి రక్త మార్పిడికి వెళ్లడం జరుగుతుందని వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం రక్తదాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలకు పదివేల రూపాయల విలువైన జ్యూస్ బాటిల్లను అందజేస్తున్న ముస్త్యాల రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ గా కాపర్తి నాగరాజు,ముఖ్య అతిథులుగా శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా,కార్పొరేటర్ మాధవరం రోజా దేవి,యూత్ అధ్యక్షులు కట్ట రవి కుమార్ లు రావడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



# ఈదురు గాలులతో రోడ్డుకు అడ్డంగా చెట్లు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 18 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం (వనగండ్లు) పడడంతో గ్రామానికి వచ్చే రహదారిపై చెట్లు పడడంతో వెంటనే గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బుర్ర మురళి గౌడ్ చొరవ తీసుకొని వాటిని రోడ్డుపై నుండి తొలగించడం జరిగింది. గ్రామానికి వచ్చే ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా వేగంగా రోడ్డుపై పడ్డ చెట్లను తొలగించడం జరిగింది.



# వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలు.

పరిశీలించిన అగ్రికల్చర్ ఆఫీసర్ మౌనిక.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన భారి వర్షాలు మరియు వనగల్లు పడడంతో గ్రామంలో ఎంతోమంది రైతుల పంట నష్టం జరగడంతో గ్రామంలోని రైతులకు న్యాయం జరిగేలా చెయ్యాలని ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్ , పిల్లి మధు గారు ఏఈ అగ్రికల్చర్ ఆఫీసర్ మౌనిక మేడం ని పిలిపించి నష్టపోయిన రైతుల యొక్క పేరులను నమోదు చేసుకుని వారికి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి బక్క పోచయ్య ,మంగళి శ్రీనివాస్ బబ్బురి వెంకటేశం , పిల్లి మధు ,గుర్రాల శంకర్ , సంద్ర వేణు , కర్రే శ్రీకాంత్ , నష్టపోయిన రైతులు గ్రామస్తులు ఉన్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించే బాధ్యత నాదే

ప్రజా గొంతుక ఏప్రిల్ 18 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్ దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండలోని ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించే బాధ్యత నాదిఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చందంపేట మండల మండల పరిధిలోని గుంటిపల్లి గేట్ వద్ద ఐకేపీ, పి ఏ సి ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒక్కొక్క పంటకు తగిన మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాక్షిక విజయాన్ని సాధించామని అన్నారు.సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు బాధ్య పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ వీరా రెడ్డి,మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, అనంత గిరి, బొల్లురామకృష్ణ,సీనియర్ నాయకులు బాస్వ రెడ్డి,కొండల్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,యూత్ కాంగ్రెస్అధ్యక్షులుఆంజనేయులు ,యువ నాయకులు సుజీత్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

-వరంగల్ తూర్పు 41వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ
సభ స్థలాన్ని పరిశీలించి సభ సక్సెస్ కావాలని కొబ్బరికాయలు కొట్టారు
ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు,నాయకులు భారీగా తరలి రావాలని వరంగల్ తూర్పు 41వ డివిజన్ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభా స్థలాన్ని పరిశీలించి సభ సక్సెస్ కావాలని కొబ్బరికాయలు కొట్టారు.బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య అజెండా రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలని,25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ గొప్ప తనాన్ని అందరికి తెలియజేయాలాని తెలిపారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ,41వ డివిజన్ ఉద్యమ,సీనియర్ నాయకుడు పోలేపాక భాస్కర్,39 వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చేరాలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.











# కాంట్రాక్టర్ నాసిరకం పని వల్లే పిల్లర్ కూలింది

అధికారుల పర్యవేక్షణ లోపం మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ
ప్రజా గొంతుక ఏప్రిల్ 18 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

సీతారామ ప్రాజెక్ట్ కాలువ పిల్లర్ కృంగి,కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం,సంబంధించిన కాంట్రాక్ట్,గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాలు కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు.శుక్రవారం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కాలువ లో కూలిన పిల్లర్ ను సందర్శించి కూలీల పిల్లర్ దగ్గర మాట్లాడుతూ.భవిష్యత్తు తరాలకు పటిష్టంగా ఉండవలసిన ప్రాజెక్ట్ అధికారులు నిర్లక్ష్యం ముందు చూపు లేకుండా నిర్మాణం చేపట్టడం వలన నేడు ఈ దుస్థితి వచ్చిందని నేలను సమగ్రంగా పరిశీలించి పరీక్ష చేసి దానికి అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించి పిల్లర్ నిర్మించి ఉంటే కూలేదే కాదని,పిల్లర్ నిర్మాణంలో నేలను సమగ్రంగా పరిశీలించ లేదని పిల్లర్ నిర్మాణం కూడా నాసిరకంగా చేపట్టడం వల్లే పిల్లర్ కూలిపోవడానికి ప్రధాన కారణమని.సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు,గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం అని ఏడాదికాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని మాట్లాడారు.కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న కాలువ మరుమద్దులు చేపట్టాలని సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోని వేగంగా నిర్మాణం పూర్తి చేసి వచ్చే వాన కాలంలో రైతుల పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



# ఇంజన్న స్వాతి వివాహ వేడుకలలో పాల్గొన్న..

ఆల్ ఇండియా అంబెడ్కర్ సంఘం గట్టు మండల అధ్యక్షులు బల్గేర మోజెష్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం, ఇందువాసి గ్రామానికి చెందిన పానిని తిమ్మప్ప గారి కుమారుడు మరియు గద్వాల జిల్లా మల్దకల్ మండలం మేకలసోంపురం గ్రామానికి చెందిన బోయ పారిజాత బోయ వెంకటేష్ గారి కుమార్తె (ఇంజన్న %వీ.జశీఎ% వెడ్స్ స్వాతి) ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట రవి, సల్మాన్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ బ్యూరో :



ఎంతో ఘన చరిత్ర గల పుల్లాస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ ఆధ్యాంతం ఆహ్లాదకరంగా సాగింది.గత 30 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొన్న ఏప్రిల్ 14న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తున్నట్లు గెజిట్ లో చేర్చిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన పుల్లాస్ ఫ్యామిలీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఘనంగా సత్కరించారు. అదే విధంగా లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని వెన్నంటి ఉండి అహర్నిశలు కష్టపడి ముందుకు నడిపించిన ఉద్యమ నాయకులు కళా నేతలు,పృథ్విరాజ్ యాదవ్,తెలంగాణ విఠల్,ఇస్మాయిల్ బాయ్,వరంగల్ శ్రీనివాస్,ఏపూరి సోమన్న,మిట్టపల్లి సురేందర్,దరువు అంజన్న,దరువు ఎల్లన్న,అంతర్వేల నాగరాజు,వరంగల్ రవి,రామంచ భరత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ తదితరులను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన చేతుల మీదుగా సత్కరించారు.సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రేపటి తరంకై మనం పోరాడాల్సిన అవసరం ఉందని రాబోయే రోజుల్లో రాజ్యాధికారం రాబోతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, సింగర్స్ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ దిగంబర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న...

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని బల్గేర గ్రామంలో శ్రీశ్రీ దిగంబర స్వామి జాతర మహోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మపాల్గొన్నారు..అంతకుముందు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం బల్గేర నారాయణరెడ్డి,కృష్ణారెడ్డి,బజారన్న ఇండ్లలో ఏర్పాటు చేసిన విందు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గేర నారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, కురువ బజారన్న,వెంకటస్వామిగౌడ్,ఎస్.క్రిష్ణఆరగిద్ద బాలకృష్ణ నాయు డు ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుఆర్.తిరుమలేష్,గోన్,ఆత్మపురం వెంకట్రామిరెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, మ్యదం రామకృష్ణ,పాల్వాయి అయ్యప్ప,ఫిలిప్,రహీం,కురువ ముకేరన్న,ఈరన్న,భీమన్న,పేతురు,వసంత్ తదితరులు ఉన్నారు.





# వారసత్వం కట్టడాలు నిలబెట్టుకుందాం...

.గద్వాల కోటను కాపాడుకుందాం...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 18 ఏప్రిల్ ( ప్రజా గొంతుక ):

గత చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన ఎన్నో కట్టడాలుకాలగర్భంలోకలిసిపోతున్నాయిదాంతోపాటే ఈ ప్రాంతం చరిత్రసంస్కృతి కనుమరుగవుతున్నాయివందల ఏళ్లపాటు చరిత్రకు సాక్షిభూతంగా నిలిచిన కట్టడాలను రక్షించుకునేందుకు కనీసం ప్రయత్నం జరగాల్సి ఉంది.సంపదను కాపాడుకొని భావితరాలకు ఆ గొప్పతనాన్ని అందించాల్సింది ఉంది పురాతన కోట ఎవరికి పట్టుదటఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పేరత్తగానే గుర్తుచేది గద్వాల కోట1663లో రాజా పెద్ద సోమ భూపాల్ హయాంలో దీని నిర్మించారు.మీరు మనం జరిగి ఇప్పటికీ 362 సంవత్సరాలు అయిన నల్ల మట్టి కోట బురుజులు ఇప్పటికి పటిష్టంగా ఉన్నాయి కోటను సంరక్షించుకోవాలనే తపన ఎవరికి లేకపోవడంతో ఇటీవల బురుజులు కొన్ని కుంగిపోతున్నాయిగోడలు అక్కడక్కడ దెబ్బతిన్నాయికొందరు స్వార్థపరులు బురుజులు, పునాదులకు ఉన్న పెద్ద పెద్ద రాలను తొలగించి దువ్వడంతో బూతులు పట్టిష్టం దెబ్బతింటుంది ప్రస్తుతం ఉన్న కోట పైన కాపాడుకొని బయట తరాలకు చరిత్రసంస్కృతక వైభవం చాటి చెప్పడానికి కనీసం ఆ ప్రయత్నం అయినా జరగాలని ఆశిస్తున్నారు.గద్వాల జిల్లా ప్రజలు నేడు ఈ కోటను ప్రజా గొంతుక వెలుగు చూసింది.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

ప్రజాగొంతుక న్యూస్/యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో గతంలో 10 కెవి ట్రాన్స్ఫార్మర్ తో ఓవర్ లోడ్ సమస్యతో కరెంటు ట్రిప్ కావడం జరిగింది.ఈ విషయాన్ని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువచ్చారు.వారు సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడంతో స్థానిక ఏఈ బిక్షపతి వెంటనే 25 కెవి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగింది.స్థానికులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు,విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ మొయిన్,ఏఎల్ఎం పాండు ముఖ్య అతిథి రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంకరి ప్రసాద్,పలంచాస్ బాలు గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ పోస్టర్ను ఆవిష్కరించిన సిఐ మన్మధ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల మరియు వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం2007 నియమావళి2011 లోని ముఖ్యాంశములకు సంబంధించి న పోస్టర్ను చౌటుప్పల్ సిఐ శ్రీ మన్మధ కుమార్ ఆవిష్కరించినారు. కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాయత పెంపొందించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులకు ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం,జిల్లా కోశాధికారి దుర్గాయ నర్సింహారావు, మండల శాఖ అధ్యక్షుడు కాసగుల వెంకటయ్య ప్రధాన కార్యదర్శి గోషిక లక్ష్మయ్య ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి ఎండి ఖలీల్ తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.





# పలువివాహ, నామకరణ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు..

.బండ్ల సాయి సాకేత్ రెడ్డి... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం దరూర్ మండలం కొత్తపాలెం దరూర్ కేటిదొడ్డి మండలం ఉమ్మిత్యాల కేటిదొడ్డి గ్రామాలలో జరిగిన నామకరణ %డ% డోలారోహణ మరియు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ లు దరూర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్తపాలెం వేణుగోపాల్ రావు, తాయప్ప, వీరేష్, రవి పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న..

- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గంలోని నేడు గద్వాల, గోనుపాడు, మేకలసోంపల్లి, సద్దనోనిపల్లి, ఎల్లందొడ్డి, ఇందువాసి గ్రామాలలో పలు వివాహ శుభకార్యాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి,వెంకటేష్, రాముడు, కార్తీక్, భూపతి నాయుడు, సర్వేష్, నాగేష్లు తదితరులు పాల్గొన్నారు.



. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం,.ఏల్చిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు కొప్పుల వర్మ ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సాగు చేస్తున్న మునగ తోట పరిశీలించిన జిల్లా కలెక్టర్.

ప్రజా గొంతుక ప్రతినిధి న క్కల శ్రీనివాస్ రావు,

# అనాధ పిల్లలకు దుబ్బాక సమర్థ మహరాజ్ ఆర్థిక సహాయం

ప్రజాగొంతుక (పాపన్నపేట,ఏప్రిల్18)



పాపన్న పేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాధ పిల్లలకు దుబ్బాక శ్రీ సద్గురు స్వామీ సమర్థ మహరాజ్ తరపున శుక్రవారం నాడు రూ.11000/-ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆశ్రమ తరపున కొత్త విషాంత్ గుప్తా తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామీ సమర్థ మహరాజ్ సామాజిక సేవ విషయంలో సద్గురు మహరాజ్ స్పందించి ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తూరి ప్రశాంతి శ్రీనివాస్, మధుసూదన్ చారి,పిల్లల మేనమామ కమలాకర్, చంద్రమోహన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ గారు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ గారు

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు,

భూ భారతి చట్టం రైతుల చట్టం ఎమ్మెల్యే పాయం రైతుల మేలుకోసమే ప్రజాపాలన

తేది :18/04/2025
పినపాక మండలం
========================




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ గారు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ గారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ రోజున గుడ్ ఫ్రైడే రోజున భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ గారు చెప్పిన సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి మనం చక్కటి భూభారతి చట్టాన్ని ఆవిష్కరించామని రైతులు వారి భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి ఈ భూభారతి చట్టం వరంలాగా మారుతుందని ఈ చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది దీన్ని భూ సమస్యలతోబాధపడుతున్నటువటి ప్రతి రైతుకి కూడా ఈ భూభారతి చట్టం వారి అనుకూలమైనటువంటి చట్టం అందరికీ ఆమధ్య వైదమైనటువంటి చట్టం కాబట్టి ఇది అన్ని విధాలుగా ప్రభుత్వం ఆలోచించి మేధావుల ఆలోచనలతో వారి సూచనలు తీసుకొని అన్ని వర్గాల వారి దరఖాస్తులు తీసుకొని అన్ని రకాలుగా పరిశీలించి మరి ఈ భూభారతి చట్టాన్ని ప్రారంభించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందిఅని దీన్ని రైతాంగం భూమిని నమ్ముకున్నటువంటి ప్రజలందరూ కూడా ఈ చట్టం ద్వారా వారి యొక్క సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి ఒక చక్కటి వేదిక భూభారతి చట్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు అనంతరం పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన 42 కుటుంబాలు పోడు భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ గారికి, ఎమ్మెల్యే పాయం గారికి వినతి పత్రాలు అందజేశారు, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసినపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఈ యొక్క కార్యక్రమానికి అగ్రికల్చర్ %ూణూ% తాతారావు గారు, పినపాక ఎమ్మార్వో నరేష్ గారు, %వీణూ% గారు, ప్రభుత్వ అధికారులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# గోట్లకొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మహిళలు ఆర్థికంగా ఎదగాలి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం మహిళా సంఘాలు ప్రభుతం ఇస్తున్న రుణాలతో వివిధ రకాల సంస్థలు ఏర్పరచుకోవాలిప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఐకెపి సెంటర్లో వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెక్కొండ మండలం గోట్ల కొండ గ్రామంలో గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద వరి ధాన్యం వర్షం వస్తే తడవకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రైతులకు సరైన భద్రత కల్పించాలని రైతు ఆరుగాలం కష్టపడి వంట పండించి మార్కెట్ మరియు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఈ దురుగాలతో కూడిన వర్షాలు రావడం వలన రైతులు నష్టపోతున్నారని ఇలాంటి సమయంలో జాగ్రత్త తీసుకోవాలని గత పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వం లో వరి ధాన్యం మొక్కలు తడిసి చాలా ఇబ్బందులు పడ్డారని రైతులు నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచించారు రైతులు కాంటాలు పెట్టి ధాన్యం పోయేంతవరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని దీంట్లో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే వారిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/ రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరి తగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు వేసవికాలం కాబట్టి నీడలో ఉండాలని రైతులకు సూచించారు ప్రజల సంక్షేమం, రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని మహిళలను కోటీశ్వరులు చేయడమే మా లక్ష్యం మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మహిళలకు రుణాలు మంజూరు చేస్తున్నామని ప్రజా ప్రభుత్వంలో రైతులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు , టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పాలయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్ట్ ఏజీపీ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టి సేల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, నైజం నాయక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి,చల్ల పాపిరెడ్డి, ఇదునూరి దిలీప్ రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు ఆవుల చంద్రయ్య,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ దుదిమెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీజేవైఎం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారత ప్రధాని నరేంద్ర మోడీ ని మరియు భారతీయ జనతా పార్టీని (బిజెపి )నాయకులను తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు మాజీ ఎంపీ అంజన్ కుమార్ మీద బీజేవైఎం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈరోజు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ మరియు అంజన్ కుమార్ వ్యాఖ్యలపై నిరసన తెలపడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్లో వీరి ఇరువురి మీద ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ మాట్లాడుతూ కోట్లాది ప్రజల అభిమాన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ పై వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యం పై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కాంగ్రెస్ పార్టీ అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని, స్థాయి మరిచి మాట్లాడే అంజన్ కుమార్ బేషరతుగా క్షమాపణలు వెంటనే చెప్పాలి. లేని పక్షంలో యువమోర్చా కార్యకర్తల దమ్ము ఏంటో చూపిస్తాం హైదరాబాదులో అడుగు అడుగున నిన్ను అడ్డుకుంటానికి ప్రతి బిజెపి కార్యకర్త సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఉబ్బు వంశీ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు మునగాల రాజశేఖర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వినయ్ రెడ్డి ఉపాధ్యక్షులు పందుల శరత్ చెన్నగోని శివ ఓరుగంటి భాను నాగరాజు ఎల్మ వినయ్ రెడ్డి దూసరి శివ సాయి మరియు యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు - పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ అన్న...

.ఈనెల 27వ తేదీన బాగుంట గ్రామానికి రాక...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా గొంతుక ):



డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఎం ఆర్ పి ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు సమక్షంలో విడుదల చేయడం జరుగుతుంది.పోగుల రాజేష్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్,గద్వాల జిల్లా కే.టి దొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ గారి విగ్రహావిష్క రణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఈనెల 27 వ తేదీన ఆదివారం పాగుంట గ్రామానికి విచ్చేస్తున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ తెలిపారు.కావున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల నాయకులు మందకృష్ణ మాదిగ అభిమానులు అట్టి కార్యక్రమంలో పాల్గొని భారీత్తున విజయవంతం చేయాలని కోరుతున్నాం నేడు సమావేశంలో ఎం ఈ ఎఫ్ నాయకులు డ్యామ్ వెంకటన్న, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న,కన్నా, జిల్లా కో - కన్వీనర్ బండారిడేవిడ్,కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య,సీనియర్ నాయకు లుకర్ణప్ప,ఎం ల్యే రంగస్వామి పాగుంట అధ్యక్షులు డి ఆంజనేయు లు,నర్సిం లు,వెంకటప్ప, గోపాల్, గోవిందు,గిరెప,రాజు, నారాయణ,దాదాపీర్, రంగప్పలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ప్రయాణం కొరకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల మున్సిపాలిటీలోని పాల కుర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ వారు స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ క్రీడాకారులకు ప్రయాణ సౌకర్య నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్లా మురళి గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. విద్యార్థి దశ నుండి క్రీడల ఎడల ఆసక్తిని పెంచాలని రేపటి పౌరులుగా వారిని తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమానికి విశిష్ఠ అతిథి గా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలో అద్భుతమైన మేధస్సు ఉంటుందని క్రీడల ద్వారా విద్యార్థినిలలో పోటీ తత్వం ఐక్యమత్యం అభివృద్ధి సంతోషాలను కలగజేయాలని అన్నారు క్రీడలు శరీరంలో సెరటోనిన్ హార్మోను ను స్రవించును. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్ష త వహించగా వ్యాయామ మరి క్రీడల ఉపాధ్యాయురాలు అనిత ఇతర టీచర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 18 కొండమల్లేపల్లి.



చేనగోని లక్ష్మీ- దుర్గయ్య గౌడ్ గారి కుమారుడు వెంకటేష్ గౌడ్ - లక్ష్మీ ప్రియ గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరకొండ రోడ్డు జనప్రియ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి శివ గౌడ్ మల్లేష్,గణేష్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల జిల్లాకు పొంగులేటి శ్రీనివాస్ మంత్రి రాక..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కు 19వ తేదీ ఉదయం 9.00 గంటలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేయుచున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8:05 గంటలకు బేగంపేట, హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి 8:50 గంటలకు గద్వాల ఐడిఓసి పి జె పి క్యాంపు వద్దగల హెలిప్యాడ్ కు చేరుకుం టారని తెలిపారు. అధికారులతో కలిసిన అనంతరం రోడ్డు మార్గాన అక్కడి నుండి బయలుదేరి ఉదయం 9:15 గంటలకు ధరూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం 11:00 గంటలకు బయలుదేరి నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పిఏసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తాళ్ల సింగారం,గుండ్ల బావి, అంకిరెడ్డిగూడెం,పంతంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.డిసిసిబి చైర్మన్ మాట్లాడుచూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నారకం ధాన్యానికి మద్దతు ధర రూపాయలు 2320 ,బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ ని శాలువా,బొకేతో ఘనంగా సన్మానించారు.చౌటుప్పల్ మండలంలో నూతనంగా ఎస్ లింగోటం గ్రామంలో ఒక సొసైటీ ఏర్పాటు చేయనున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంభ శ్రీనివాసరెడ్డి తెలిపారు,దీనికి గాను సంఘ అధ్యక్షులు మరియు పాలకవర్గం డీసీసీబీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏంఆర్ఓ హరిక్రిష్ణ,కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ,వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ,డైరెక్టర్లు భాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్ రెడ్డి,మాజీ పిఏసిఏస్ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి,మాజీ సర్పంచులు బాతరాజు సత్యం,ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్,సుర్వి మల్లేష్ గౌడ్ ,పబ్బు రాజు గౌడ్, బోయ దేవేందర్,గిరకంటి నిరంజన్ గౌడ్ ,దూడల బిక్షం గౌడ్,షాది ఖానా చైర్మన్ కరీం , ఏఎంసి డైరెక్టర్స్ బోయ వెంకట్,ఢిల్లీ చంద్రకళ,పబ్బు శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ హన్నుబాయి మరియు ఢిల్లీ మాధవరెడ్డి ,అర్థ వెంకట్ రెడ్డి,కొత్త పర్వతాలు,చిర్క అంజిరెడ్డి,సుర్కంటి రామిరెడ్డి,జాల మల్లేష్,సుర్వి సత్తయ్య,సుర్కంటి వెంకటరెడ్డి,గుత్త శ్రీధర్ రెడ్డి ఏఈఓ లు వెన్నెల ,ఉమామహేశ్వరి, కార్యదర్శి వై .రమేష్ పాల్గొన్నారు.



# 6,7వ తరగతి విద్యార్థులకు రాణీలక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణతరగతులు

కరాటే మాస్టర్ శ్రీహరి. ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాకాలూర్,తిమ్మన్,దొడ్డి మండలం పరిధిలో నీ గువ్వలదిన్నెగ్రామసమీపంలో జిల్లా పరిషత్ హై స్కూల్,మండలపరిషత్ ప్రాథమిక న్నతపాఠశాల గువ్వలదిన్నెనందు,కరాటేమాస్టర్.శ్రీహరి,ఆధ్వర్యంలో6,7 వతరగతుల విద్యార్థులకురాణిలక్ష్మిబాయిఆత్మరక్షణప్రశిక్షణ్ ఇందులో భాగంగా 6,7తరగతివిద్యార్థులకు (36) రోజుల ఆటో తైక్వాండోశిక్షణులుశ్రీహరిశిక్షణఇవ్వడంజరిగిందిఇందులోభాగంగామాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో 6,7వతరగతివిద్యార్థి,విద్యార్థునిలకు కరాటీ మాస్టర్ గణేశ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ఇవ్వడంజరిగింది. అనంతరంమాస్టర్.గణేష్,చేతులమీదుగాఉపాధ్యాయులకుశాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఈ,కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయు రాలుషేక్,నజియాబేగం, ఉపాధ్యాయురాలుజ్యోతి,విజయలక్ష్మి,వెంకటేష్,తదితరులుపాల్గొన్నారు.




# మంచినీటి దాహార్తిని తీర్చడం కొరకే చలివేంద్రాలు ఏర్పాటు

మాధవస్మారక సమితి అధ్యక్షులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ మాధవస్మారక సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 18)సూర్యాపేట:

మాధవస్మారక సమితి ఆధ్వర్యంలో పట్టణంలో వేసవిలో మంచినీటి దాహార్తిని తీర్చడం కొరకు మూడు సెంటర్లలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు మాధవ స్మారక సమితి అధ్యక్షులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవస్మారక సమితి సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా శనివారం పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కొరకు ఈ వేసవిలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు నేడు తుంగతుర్తిలో ప్రారంభించామని, త్వరలో సూర్యాపేట సరస్వతీ విద్యానిలయం పాఠశాల లో ప్రారంభించనున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్, కోశాధికారి రామినేని శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ కాచం సత్యనారాయణ, బంటు జనార్ధన్, మన్నె గణేష్, మెంచు నాగరాజు, గట్ల సోమయ్య, మాధవస్మారక సమితి సభ్యులు అమరవాది రాజేష్, బయ్యా రమేష్, కొండ ప్రేమ్, నక్కరబోయిన సాయి, తదితరులు పాల్గొన్నారు




# సిలువధ్యాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 18/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామ పంచాయతీలోని మహానయం ప్రార్థన మందిరంలో జరిగిన శుభ శుక్రవారం ఆరాధన ఒక పవిత్రమైన మరియు భక్తిపూర్వకమైన సందర్భం. ఈ ఆరాధనలో పాస్టర్ డీజే సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో ఆరాధన నిర్వహించారు. ఈ సిలువ ధ్యాన కార్యక్రమంలో వాక్యోపదేశకులుగా బడికెల ప్రవీణ్ మరియు హేమంత్ సిలువ ధ్యానం నిర్వహించారుఈ ప్రత్యేకమైన రోజున, విశ్వాసులు ఏకమై ప్రభువును ప్రార్థిస్తూ, కీర్తనలు పాడుతూ, దైవ సందేశాలను ఆలకిస్తూ ప్రార్థనలు జరిపారు. మహానయం ప్రార్థన మందిరం ఆధ్యాత్మిక చింతనకు, సమాజ ఐక్యతకు ఒక వేదికగా నిలుస్తుంది. శుభ శుక్రవారం ఆరాధన కరుణామయుడైన యేసుక్రీస్తు యొక్క త్యాగాన్ని స్మరించుకుంటూ, విశ్వాసులకు ఆయన ప్రేమను, క్షమాగుణాన్ని గుర్తు చేస్తుంది. ఈ ఆరాధనలో పాల్గొనడం ద్వారా భక్తులు ఆధ్యాత్మికంగా బలపడతారని, శాంతిని పొందుతారని విశ్వసిస్తారు.ధన్బాద్ గ్రామ పంచాయతీలోని ఈ ప్రార్థన మందిరం ఆ ప్రాంత ప్రజలకు ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతోంది. ఇటువంటి ఆరాధనలు సమాజంలో ప్రేమ, దయ, మరియు సహనం వంటి విలువలను పెంపొందించడానికి సహాయపడతాయి. ఈ ఆరాధన లో పిల్లలు పెద్దలు కుటుంబాలతో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని రామాజిపేట్,మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి డైరెక్టర్లు బోడ భూమారాజం, గుండ నరేష్ రామాజిపేట్ మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి-మోహన్ వాసవి రవి మాజీ ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మూటపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ కాటుపెల్లి రాజశేఖర్ గారు వడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల నర్సయ్య మరియు ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్ సెంటర్ ఇంచార్జి గుగ్గిల్ల సురేష్,పల్లికొండ మహేష్ మరియు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఇటిక్యాల గ్రామ బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున బీసీ సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కి పూలమాలలు వేసి, అనంతరం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు, ఆధ్యాత్మికవేత్త అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ ను బిసి రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదట మా గ్రామంలోనే బీసీ సంఘం ఏర్పాటు చేసుకున్నామని, అన్ని కుల సంఘాలు ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉంటున్నామని, మన గ్రామానికి చెందిన వ్యక్తికి జిల్లా కన్వీనర్ అయినందుకు గర్వంగా ఉందని వారన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, బీసీ కార్యవర్గ సభ్యులు సామాల్ల వేణు, నల్ల గంగారెడ్డి, బయ్యని అంజయ్య, పోతవేణి రాజేందర్ గౌడ్, సామల్ల నవీన్, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, నాయని శ్రీనివాస్ గౌడ్, కొక్కెర చంద్రశేఖర్ యాదవ్, సామల్ల మహేష్, దీకొండ శేఖర్, భోగ రాజేశం, మల్యాల చంద్రయ్య, పెండం శంకర్, మేర నారాయణ, జవ్వాజి నర్సగౌడ్, లింబాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు



# యువత సేవాభావం అలవర్చుకోవాలి

ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు.. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో... జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు.శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, నాయకులు కోల శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ బాబు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తూ మానవ విమోచన క్రయదనమే "గుడ్ ఫ్రైడే '

బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 18), సూర్యాపేట:





పట్టణ కేంద్రం లోని ఖాశీం పేట 4వ వార్డు నందు బేతెస్థ ప్రార్ధన మందిరంలో ఘనంగా గుడ్ ఫ్రైడే సందర్బంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్ %ం% అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవ ప్రజలకు, భక్తులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా 90 % ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసు క్రీస్తూ అనీ, శిలువలో ప్రేమ ను గురించి ప్రపంచానికి బోధించారు అని గుడ్ ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసకులకి, ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అని, ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ , తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ . దీనిని హెూలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ ,క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందని రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం క్రీ .శ. 33 గా అంచనా వెయ్యబడింది, వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు, చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే క్రీ .శ. 34 గా చెప్పబడిందని తెలిపారు .మూడవ విధానం ఏంటంటే, శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం (2:20 చట్టాలలో "మూన్ ఆఫ్ బ్లడ్" పై అపోస్టిల్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ ) ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు అనీ , సైన్ట్ ఫిక్ గా మరియు బైబిలికల్ గా ఋజువు చేయబడిందని. తిరిగి మూడో రోజు సమాధి నుంచి యేసు క్రీస్తూ లేచాడనీ. ఆయన పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యడవెల్లి యేసుపాదం, ఆదిమూళ్ళ బాబు, మామిడి కిరణ్, పేతురు, జానయ్య, సురేష్, వెంకన్న, అంజి, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు



# బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించినసేవలుఅభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ వీణవంక ఎస్ఐ తోట తిరుపతిని గార్లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు పేర్కొన్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# పార్లమెంటులో 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు చేయాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 18:

ఇందిరాపార్క్ దగ్గర శుక్రవారం మహాధర్నా కార్యక్రమం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్,ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు విప్లవకారుల ఉద్యమ నాయకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, తెలంగాణ మొదటి స్పీకర్ మధుసూదనా చారి,కాంగ్రెస్ పార్టీ బీసీ బీసీ ఆల్ ఇండియా కార్యదర్శి గౌరవనీయులు హనుమంతరావు, బీసీల ఆజాది విప్లవ నాయకుడు ఆర్ కృష్ణయ్య, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు పర్వతం సతీష్, ఓబిసి ఇంటెలెక్చ్యువాల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, మరియు తదితరులు అతిరథ మహారత భగీరథులు ఈ సభకు విచ్చేసి తెలంగాణలో 42 శాతం బీసీల వాటాకై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అటువంటి బిల్లును పార్లమెంట్లు నైన్ షెడ్యూల్ అమలుపరిచి దేశవ్యాప్త జనగణలలో కుల గణన జరపాలని గత సుమారు 19 రోజుల నుండి ఢిల్లీలో అమర నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్ కి ఈ సభ నుంచి పూర్తి సంఘీభావం తెలుపుతూ త్వరలో ఒక అఖిలపక్ష కమిటీని వేసి భారీ ఎత్తున ఢిల్లీకి వెల్లి వారి యొక్క దీక్షను విరవంపచ్చేయాలని చెప్పి ఈ సభను ఉద్దేశించి కోరనైనది.




# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలుపారదర్శకంగా జరగాలి

అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం...
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు %సతీఞు,, జూు% పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. చెరువులు పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి.మధిర జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు బయ్యారం కలకోట చిరుమర్రి ముత్తారం చింతకాని చెరువులు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సి ఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఈ ఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు

బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,సెంట్రల్ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య గౌడ్.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో సెంట్రల్ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య గౌడ్ సమక్షంలో పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డిపై కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారు.ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తప్పులు కప్పి పుచ్చుకొనే ప్రయత్నంలో విచ్చల విడిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,దిష్టి బొమ్మ దహనం చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు.ఈ దుశ్చర్యలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఒక రాజ్యాంగ పరమైన బాధ్యతలో ఉండి రాజ్యాంగ పరంగా ఎన్నుకోబడిన భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క దిష్టిబొమ్మను దాహనం చేయడం సిగ్గుచేటని అన్నారు.ఇది నీ యొక్క అహంకార ధోరణి అనాలా? లేకపోతే నీ అవివేకం అనాలా? భారత ప్రధాని గురించి నీకు తెలియకపోతే నీయొక్క బావమరిది ఏలేటి మహేశ్వర్ రెడ్డికి అడిగి తెలుసుకోని వెంటనే నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలని సూచించారు.లేకపోతే నీపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ పొద్దున లేస్తే రాజ్యాంగాన్ని పట్టుకొని తిరిగే మీరు రాజ్యాంగ పరంగా ఎన్నికైన భారత ప్రధాని యొక్క దిష్టిబొమ్మం దాహనం చేయడం ఇది రాజ్యాంగాన్నీ అవమానపరిచినట్లేనని అన్నారు. ఈడీ విచారణ చేస్తున్న కేసుపై కాంగ్రెస్ నాయకులు గుమ్మడికాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుచుకొంటున్నట్లు వివరించడం సిగ్గుచేటు.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంటనే నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రెస్టారెంట్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రజా గొంతుక ప్రతినిధి

హనుమకొండ జిల్లా సుబేదారిలో ని నాయుడు కుండ బిర్యాని రెస్టారెంట్ 36వ బ్రాంచ్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఎంపీ డా కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని అన్నారు ప్రజలు తమ దైనందిన జీవితంలో భాగంగా వారంలో ఒక సారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కు వస్తారని వారిని దృష్టి లో ఉంచుకుని నాణ్యమైన రుచికరమైన భోజన సేవలు కల్పించాలన్నారు అలాగే రెస్టారెంట్ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు...



# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శితాళ్ల నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 18)సూర్యాపేట :




విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని, నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అందరికీ విద్య ఉపాధి అవకాశాల కోసం శాస్త్రీయ విద్య లక్ష్యంగా పనిచేస్తూ మహోన్నత ఆశయాలతో ఎస్ఎఫ్ఐ ముందుకు కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ గుప్పెట్లో పెట్టడానికి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. చదువుకునే రోజుల నుండి చదువును "కొనే" దుస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మతోన్మాద భావజాలాలను పాఠ్యాంశాలలో జొప్పిస్తున్నారన్నారు. మహనీయుల చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు.విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానించి దేశ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు . విద్యారంగానికి బడ్జెట్ కేటాయించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ కాళీలను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉంచిందని అని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గురుకులాలు, కస్తూరిబా గాంధీ, సంక్షేమ వసతి గృహాలకు పక్కాభవనలు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. ఈనెల 25 26 27 తేదీలలో ఖమ్మం లో జరిగే రాష్ట్ర మహాసభలల్లో పెద్ద ఎత్తున చర్చ జరగబోతుందని, గత కార్యక్రమాలను సమీక్ష చేసుకుని భవిష్యత్తు కార్యాచరణను పోరాటాలను ఈ మహాసభలలో రూపొందిస్తామన్నారు. రాష్ట్ర మహాసభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అంతకుముందు జిల్లా మహాసభల ప్రారంభ సూచికగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, సంక్షేమ రంగాన్ని లో నెలకొన్నసమస్యలపై, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పలు తీర్మానాలను జిల్లా మహాసభలో ప్రవేశపెట్టారు. మహాసభలో సౌహార్ద సందేశాలను ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు, రైతు సంఘం నాయకులు మల్లు నాగార్జున్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, టిడిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె.నరసింహారావు లు ఇచ్చారు. మహాసభ అనంతరం ఎస్ ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లా నూతన కమిటీ ని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఆక్కినపల్లి వినయ్, జిల్లా కార్యదర్శి వర్గం గా లోయ, తన్వీర్, దీపక్, పులుసు శ్రవణ్, జిల్లా కమిటీ సభ్యులుగా శృతి, జశ్వంత్, గణేష్, రవితేజ, వి. జశ్వంత్, గోపి, చంద్ర శేఖర్, శివ లను ఎన్నుకున్నారు.

# పాత్రికేయుల మరియు ప్రజాసమస్యలపై నిరాహార దీక్షకు దిగిన కేఆర్ఎల్ భాను

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



గౌరవనీయులైన జర్నలిస్టులకు మరియు విద్యార్థి మేధావులకు వివిధ పార్టీ కార్యకర్తలకు స్వచ్ఛంద సేవా సంస్థల సేవకులకు మహిళా సంఘాల కార్యకర్తలకు సామాజిక ఉద్యమ నేతలకు ప్రజా సంఘాల నాయకులకు ప్రభుత్వ ఉద్యోగులకు అధికారులకు అనాధికారులకు కవులు కళాకారులకు బంధుమిత్రులకు పూలే అంబేద్కర్ వారోత్సవాల్లో భాగంగా తెలియజేయు విజ్ఞప్తి ఏమనగ నేను అనగా కోడి రెక్క లక్ష్మణ్ భాను నేటి నుండి కెఆర్ టవర్స్ బ్లాక్ నెంబర్ 38 హౌస్ నెంబర్ జె7 టేకులపల్లి ఖమ్మం లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేటి నుండి మంచినీరు భోజనం స్వీకరించకుండా "అమరణ నిరాహార దీక్ష" చేస్తున్నాను కావున తమరు అందరూ నా ఈ దీక్షకు కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వం చాటి చెప్పి విధంగా నన్ను దీవిస్తూ సంఘీభావం ప్రకటిస్తారని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను సెల్ నెంబర్ 96 5296 3303/ 9676335828 నిరాహార దీక్ష బయట చేస్తే నా దీక్షను విరమిస్తారని ఉద్దేశంతో నేను ఇంట్లోనే శాంతియుతంగా తలుపు తాళం వేసుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిరాహార దీక్ష చేస్తున్న ఈ దీక్షను ఎవరైనా చేయకుండా అడ్డుపడితే నేను పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటాను అనివార్య కారణాల చేత నేను మరణిస్తే నేను అభిమానించే సిపిఐ (యం ఎల్)న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో నా అంత్యక్రియలు జరిపించాలని అలాగే చిన్ననాటి నుండి నేను అభిమానించే సినీ నటులు మా అన్నయ్యలు మెగా బ్రదర్స్ చిరంజీవి నాగబాబు పవన్ కళ్యాణ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న వారసులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ గారు వివిధ పార్టీ నాయకులు విప్లవ పార్టీ నాయకులు కవులు కళాకారులు సామాజిక ఉద్యమ నేతలు మరియు బంధుమిత్రులు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.సామాజిక ఉద్యమ నేతలైన డాక్టర్ పూలే అంబేద్కర్ స్ఫూర్తితో నేను ఈ దీక్షను చేస్తున్నాను.... ప్రజా సమస్యల పరిష్కార సాధన కోసమే నా జీవితం అంకితం నా రాజకీయ గురువులైన మా నాన్న నరసయ్య కళ్లెం శేషిరెడ్డి జడ సీతారామయ్య (ఖల్లంద) బండి రమేష్ (చిరుమర్రి) కి నా పుల్లయ్య (ఖమ్మం) అరుణోదయ నాగన్న దగ్గల అంజిరెడ్డి (ఖమ్మం) మరియు సినీ నటులు చిరంజీవి సోదరుడు నాగబాబు కి నా హృదయపూర్వక పాదాభివందనాలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

# పలు గ్రామాల్లోదాన్యంకొనుగోలుకేంద్రాలు ప్రారంభం

ల్యాబర్తి వెంకట్రావుపల్లి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన...మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య %d% పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య ఐదళారులను నమ్మి మోసపోవద్దు-రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం,ల్యాబర్తి మరియు వెంకట్రావుపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు,సన్నాలకు బోనస్ కూడా పొందాలని మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయబడిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి 2300/- లకు అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని 2320/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది కావున రైతులెవ్వరు మధ్యదళారులకు అమ్ముకోని మోసపోవద్దు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు.ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం 17% ఉండే విధంగా చూడాలని అలాగే 41 కేజీలతో మాత్రమే రైతుల నుండి ఐకెపి కొనుగోలుదారులు కాంటాలు నిర్వహించాలని సూచించారు.41 కేజీల కంటే అధిక తూకంతో కాంటాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు.రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని తడవకుండా చూసుకునే బాధ్యత ఐకెపి కొనుగోలుదారులదేనని వారు అన్నారు.అదేవిధంగా ఖరీదు చేయబడిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేసి గోదాములకు తరలించాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా రాష్ట్రంలోని 43 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.రాష్ట్రంలో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుంది.అయినను పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్,జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి,ఎండీ వలి పాషా,యూత్ నాయకులు ప్రశాంత్,అద్దగట్ల రాములు,మహిళా నాయకురాలు బంద సరిత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



బి ఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని గ్రామ గ్రామ నా పార్టీ సమావేశాలు.పార్టీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని నర్సంపేట రూరల్ ముత్తోజిపేట,రాజుపేట,ముత్యాలమ్మ తండ గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు అందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.అదేవిధముగా స్థానిక సంస్థలకు పదవీ కాలం పూర్తి అయ్యి సంవత్సరం దాటింది కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం లేదు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎలాంటి కాలయాపన చేయకుండా వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు,క్లస్టర్ ఇన్చార్జీ లు మంచిక నర్సయ్య,మోటూరి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,కడారి కుమారస్వామి,గోలి శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచ్,గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల లక్ష్మీనారాయణ,మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి చాంద్ పాషా,రాజుపేట అధ్యక్షుడు తండా వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ భానోత్ దస్రు,మాజీ ఎంపీటీసీ వీరన్న,సొసైటీ డైరెక్టర్ లక్ష్మణ్ వాగ్య నాయక్,గుర్రం శ్రీనివాస్,%\% రఘునాథ్,%+% విజేందర్,జంగా మధు,పూజారి వెంకటేశ్వర్లు,ఊక్కు శీనుకాటిపాకల రవికుమార్,కాకి సతీష్,రవి,కృష్ణ,%ఎక్క% కుమారస్వామి,ముత్యాలమ్మ తండా మాజీ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా,వార్డ్ మెంబర్లు జాటోత్ భీమ్లా,జాటోత్ లక్ష్మణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండలం, మందపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూరైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఏ గ్రేడు రూ. 2320,కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని,లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.రైస్ మిల్లుల్లో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముత్యంరాజు గురుస్వామి కీ ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 18)సూర్యాపేట:



పరుశరామ నిర్మితమైన శబరిమల అయ్యప్పస్వామి దేవాలయం వద్ద అవార్డు అందుకున్న రంగు ముత్యరాజు గురుస్వామిని పలువురు శుక్రవారం ఘనంగా సన్మానించారు.పలువురికి విద్యాబుద్ధులు నేర్పించే ప్రభుత్వ ఉపాధ్యాయులు గురు భక్తి తో అయ్యప్ప స్వామి దీక్ష లో తాము ఎంచుకున్న గురుస్వామి రంగు ముత్యంరాజు కు పురస్కారం వచ్చిన సందర్భంగా సత్కరించి సన్మానించడం సూర్యాపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం చోటుచేసుకుంది. సూర్యాపేట కు చెందిన సీనియర్ గురుస్వామి రంగు ఘనంగా సన్మానించారు.ముత్యం రాజు కు ఇటీవల శబరి మల అయ్యప్ప స్వామి సన్నిధి లో పరశు రామ పురస్కారం వచ్చిన సందర్భంగా పలువురు ని పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు సన్మానం చేశారు. కార్తిక మాసంలో అయ్యప్ప దీక్ష చేపట్టే గురు స్వామి ద్వారా దీక్ష పూర్తి చేసుకోవడం ఆనవాయితీ అన్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా నన్ను సన్మానించి నాపైన గురుతర బాధ్యత ఉంచారాని, అయ్యప్ప స్వామి దీక్ష వ్యాప్తికి, స్వాములను సన్మార్గంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వామి దేవాలయం ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాస్ స్వామి, అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ మాజీ జాతీయ కార్యదర్శి వంకాయలపాటి శంకర్ చౌదరి, ఉపాధ్యాయులు , కే రమేష్, గుంటగంటి శ్రీనివాస్, జి లక్ష్మణ్ ముంతా శ్రీనివాస్, లింగాల రవి, చౌదరి రెడ్డి, కరుణాకర్, భాస్కర్,నాగయ్య, నిమ్మల శ్రీనివాస్, నాగయ్య, మొరిశెట్టి సత్యనారాయణ, యానాల సుధాకర్ రెడ్డి, తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమం నకు ముందు ఆలయ అర్చకులురెంటల సతీష్ శర్మ, కోటి శర్మ ల ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదం అందజేశారు.



# పెద్ద చెరువు కట్టపై గుంతల మరమ్మత్తులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 18 :

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట పైన విచ్చలవిడిగా గుంతలు కావడంతో అక్కడ వల్లే తండా వాసులకు గ్రామస్తులకు కట్టపైన గుంతలు ఎక్కువ కావడంతో అనేక ఇబ్బందులు పడుతురని తెలిసి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి మొరం తోటి గుంతలు మరమ్మతులు చేయిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, ముయ్యడి సింహం, పిఎంజి యువసేన సభ్యులు పైనం యాదగిరి, కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# చెవులు కుట్టుట కార్యక్రమానికి హాజరై ఆశీర్వాదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డీ దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు సూచనమేరకు రేకంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి సునిల్ –రాణి దంపతుల కూతురి చెవులు కుట్టుట కార్యక్రమానికి హాజరై ఆశీర్వాదించిన దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు. ఈ కార్యక్రమం లొ కడబోయిన తిరుపతి కోలుగురి ప్రవీణ్ గాదం రఘు తదితరులు పాల్గొన్నారు



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రజా గొంతుక ప్రతినిధి

జి డబ్ల్యూఎం సి పరిధిలోని 11వ డివిజన్ షాలిమార్ హెూటల్ లైన్ లో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి 15 లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని స్పష్టం చేశారు...

# బిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాన్ని ఖండించిన పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్)



బిఅర్ఎస్ నాయకులు దాడిచేసిన మాజీ ఉప సర్పంచ్ గోర్రెంకల యాదయ్యను పరామర్శించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్ బాయి నాయకులు ఏకుల మహేందర్ కురుమ, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎగ్గిడి జగదీష్ కురుమ తదితరులుపరామర్శిచిన అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్ బాయి నాయకులు ఏకుల మహేందర్ కురుమ, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎగ్గిడి జగదీష్ కురుమతో కలసి మాట్లాడుతూ గురువారంమండల సమావేశ మందిరలో కళ్యాల లక్కీ చెక్కుపంపణీ కార్యక్రమంలో బాగంగా శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులుకు చెక్కులు పంపణీ చేస్తూ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేయడాన్ని సంహించని గూడూరు మాజీ ఎంపిటీసి సభ్యులు, ఉప సర్పంచ్ గొర్రెంకల యాదయ్య సబితా ఇంద్రారెడ్డిని తొమ్మిది సంవత్సరాలు అధికారం లో వుండి అనేక హామీలు నెరవేర్చక పోగా ఆర్థిక విద్వాంసాన్ని చేసి లక్షల రూపాయల అప్పులు చేసి మళ్ళీ ప్రభుత్వాన్ని నిందించడం తగదు అని అనడముతో సబితా ఇంద్రారెడ్డి అనుచరులు బిఅర్ఎస్ నాయకులు దాడిచేయడం హేమమైన చర్య అని వారు అన్నారు.ఇలాంటి కవ్వింపు చర్యలకు పాలుపడితే దీటుగా సమాదానము చెపుతామని హెచ్చరించారు..ధన్యవాదములతో..తమ విశ్వసనీయకప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్

ప్రజాగొంతుక /కేసముద్రం/ ఏప్రిల్/ 18



ప్రజా ప్రభుత్వం లో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వం...నేడు కేసముద్రం మండలం పరిధిలో మహమూద్ పట్నం మరియు ఉప్పరపల్లి గ్రామాలలో పిఎసిస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు గౌ శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:–రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు..సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు,కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు దశ్రు నాయక్,బండారు దయాకర్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీను,మహమూద్ పట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకూబ్, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్స్ గోపాల్ రెడ్డి,సారంగం,గాంధసిరి వెంకన్న, రంజీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, ఏవో వెంకటేశ్వర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# గావ్ చలో బస్తీ చలో

స్వచ్ఛభారత్ ప్రజా గొంటుక న్యూస్ /చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "" గావ్ చలో బస్తీచలో""" చౌటుప్పల మున్సిపాలిటీ లోని 14 వార్డులో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. యొక్క కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి అదేవిధంగా స్థానిక ముత్యాలమ్మ గుడి దగ్గర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క ముత్యాలమ్మ గుడి దగ్గర గుడి శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దూడల భిక్షం గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి , గావు చలో బస్తీ చలో ప్రోగ్రాం ఇన్చార్జి కాసుల వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, ఉడుగు శ్రీశైలం గౌడ్, ఉస్కాగుల నాగరాజు, చెన్నగోని శివప్రసాద్, కంచర్ల నవీన్ ,కొత్త సాయి గణేష్ ,సన్నీ ,శ్యామల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# ఫైనాన్స్ వేధింపులు తాళలేక ఇసంపల్లి సైదా ఆత్మహత్య....

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







కంపెనీ ఫైనాన్స్ వేధింపులు తాళ్లలేక బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఇసంపల్లి సైదా గత బుధవారం సాయంత్రం పురుగుమందు రౌండ్ ఆఫ్ తాగినాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటిన ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం పల్స్ హాస్పటల్ నందు చేర్పించడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.ఈ మరణానికి కారణమైనా ఫైనాన్స్ ఏజెంట్లు దాని యజమాన్యం బాధ్యత బాధ్యత వహించాలని కుటుంబ సభ్యులు తెలిపారు. ఫైనాన్స్ వాళ్లు ఇంటికి వచ్చి లోను తీసుకున్నప్పుడు నీకు కట్టాలని తెలియదా అంటూ దురుసుగా మాట్లాడి ఇష్టం వచ్చినట్లు బెదిరించారు. ఫోన్ కూడా చేసి అనేక రకాలుగా అనేక రకాలుగా ఇబ్బందులు వేధింపులకు గురి చేశారు. డబ్బులు కట్టలేనప్పుడు ఎవరు తీసుకోమన్నారు లోన్ ఎందుకు తీసుకున్నారని చిన్న చూపుతో సూటిపోటి మాటలతో అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు తండ్రి ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పది రోజులు గడువు అడిగిన వినకుండా ఫైనాన్స్ యజమాన్యం ఏజెంటు కావాలని వేధింపులకు గురి చేశారు. గుడులు గోపురాలు కట్టుకోవడానికి డబ్బులు ఉంటాయి బండి కిస్తీ కట్టడానికి డబ్బులు ఉండవా అంటూ వేళనగా మాట్లాడినారు. దానితో సైదా మనోవేదనకు గురై పురుగు పురుగుమందు తాగినాడు సైదా తండ్రి పది రోజుల్లో కడతాం అని చెప్పడం జరిగింది నా కుమారుని మీరు అడగవద్దు నేను కడతానని తండ్రి చెప్పాడు అయినా కానీ వినకుండా సంబంధం లేని వారికి కూడా ఫోన్ చేసి ట్రాక్టర్ ని తీసుకెళ్తామని వేధింపులకు గురి చేశారు. తన మరణానికి కారణమైన ఫైనాన్స్ యజమాన్యం బాధ్యత వహించాలని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై తన భార్య తన భార్య మాధవి పోలీస్ స్టేషన్ల కంప్లైంట్ చేయగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



## వీరలక్ష్మిబాయి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

చెన్నరావుపేట మండలం, పాపయ్యపేట గ్రామానికి చెందిన బి.జే.పి పార్టీ బూత్ అధ్యక్షులు కందాల చంద్రమౌళి తల్లికందాల వీరలక్ష్మిబాయి అనారోగ్యం కారణంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట బి.జే.పి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, చెన్నారావుపేట సోషల్ మీడియా ఇన్చార్జి కీసరి సాంబరాజు, చెన్నరావుపేట మండల నాయకులు మరాఠి ఉప్పలయ్య, మెరుగు యాకయ్య, కొండ్ల లక్ష్మీనారాయణ, కోరే మల్లయ్య, చీకటి చిరంజీవి,మామిడాల రమేష్, భూక్యా లచ్చ, నూనె శ్రీనాథ్, పడిదం హరికృష్ణ, సన్నిహితులు, పార్టీ నాయకులు మరియు తదితరులు వెళ్లి నివాళులు అర్పించారు



## మాదాపూర్ గ్రామంలో వికలాంగులకుఉచితబస్ పాసులు

– మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు కేఎల్ఆర్ అండగా ఉంటాడని హామీ
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మాదాపూర్ గ్రామానికీ కే ఎల్ ఆర్ సహకారంతో 20 మంది వికలాంగులకు ఉచిత బస్ పాస్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది. బస్ పాస్ వచ్చింది చేగూరి జంగయ్య, చేగూరి, ఐలయ్య, సన్నిల్ల జంగయ్య, దండు ప్రవళిక, వీరి నలుగురికి చేతికి ఇవ్వడం జరిగింది మిగతా 16 మందికి ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వడం జరుగుతుంది . కె ఎల్ ఆర్ సహకారంతో ఈ 20 మంది చాలా ఆనందం ఉన్నాం అంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆదిమూలం శ్రీకాంత్ చారి. చేతుల మీదుగా బస్సు పాసులు అందించడం జరిగింది. ఇంద్రమ్మ కమిటీ సభ్యులు అరిగె ప్రవీణ్, వంగపల్లి అనిల్, పార్టీ సభ్యులు పాల్గోనడం జరిగింది.



## కోడలిపై అత్త గృహ హింస కేసు పెట్టొచ్చు.కోర్టు కీలక తీర్పు.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అత్తపై కోడలు గృహ హింస కేసు పెట్టొచ్చు. మరి కోడలి చేతిలో వేధింపులకు గురవుతున్న అత్త అలాంటి కేసు పెట్టొచ్చా? ఓ యూపీ మహిళ పెట్టిన కేసులో ఇదే ప్రశ్న అలహాబాద్ హైకోర్టులో ఉత్పన్నమవగా జడ్జి కీలక తీర్పునిచ్చారు. ‘కోడలు లేదా కుటుంబసభ్యులెవరైనా అత్తని శారీరకంగా, మానసికంగా హింసిస్తే ఆమె బాధితురాలిగా మారుతుంది.డొమెస్టిక్ వయలెన్స్ యాక్ట్ 2005 సెక్షన్ 12 ప్రకారం అత్త కోడలిపై కేసు పెట్టొచ్చు’ అని స్పష్టం చేశారు.

## అన్నం పెట్టిన కంచాన్ని తంతావా సబితా ఇంద్రారెడ్డి ఖబర్దార్

కాంగ్రెస్ పార్టీమండల్ నాయకుడు ఏకుల మహేందర్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఏకుల మహేందర్ మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి ఖబర్దార్ తస్మాత్ జాగ్రత్త సబితా ఇంద్రా రెడ్డి మీకు కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతో హోం మంత్రిగా చేశావు, ఎమ్మెల్యేగా ఉండి. ప్రతి శుక్రవారం మహిళలు ఏదో టెంపుల్ కి వెళ్లి అమ్మవారికి పూజ చేసుకుందామనుకుంటారు, కానీ నువ్వు ప్రతి శుక్రవారం రోజు ఈడీ ఆఫీస్ సిబిఐ ఆఫీస్ కోర్ట్ కి జగన్ మోహన్ రెడ్డి తో పాటు ఉండే కేసులో ఆ రోజులు గుర్తున్నాయా సబితా ఇంద్రారెడ్డి, నువ్వు ఏమనుకుంటున్నావు అన్నం పెట్టే కంచాన్ని తంతావా కాంగ్రెస్ పార్టీలో ఉండి గెలిచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొట్టిస్తావా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలారా ముఖ్య నాయకులారా మీరందరూ గుర్తుపెట్టుకోండి కాంగ్రెస్ దెబ్బ మీరు అబ్బా అనేలా ఉంటది గుర్తుంచుకోండి అదే కాంగ్రెస్ కార్యకర్తలని కొట్టించావు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో రౌడీయిజం చేయమని కార్యకర్తలను కాంగ్రెస్ కార్యకర్తల మీదికి దౌర్జన్యానికి పంపుతావా సబితా ఇంద్రారెడ్డి తస్మాస్ జాగ్రత్త బి ఆర్ ఎస్ పార్టీ పాతాళంలోకి తొక్కలనుకుంటే ఒక్క క్షణం కాదు మా కాంగ్రెస్ కార్యకర్తలకి ఏదైనా తప్ప ఉంటే మాట్లాడుకుందాం కూర్చొని మాట్లాడుకుందాం లేదా ఆడంగి వాళ్ళ లేక కొట్లాటకు వస్తా అంటే రండి మీరా మేము చూసుకుందాం మగాడిలా ఉండి ధైర్యంగా మాట్లాడే వాళు ్ళ ఉంటే డిబేట్ కి రండి.



## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం .పసునూరి యుగేందర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 18 కొండమల్లేపల్లి.

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని మాజీ జెడ్పిటిసి సలహాదారులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు .పట్టణానికి చెందిన నల్గొండ రోడ్డులో నివాసముంటున్న మహమ్మద్ జామిన్ అలీ- జరీనాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సృష్టికి రావడంతో యుగేందర్ రెడ్డి గారి తో కలిసి శుక్రవారం 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహాయంగా ఉపయోగపడుతూ, రక్తదాన కార్యక్రమాలు వంటివి చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని సూచించారు. మీరు చేసే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, కూన భానుచందర్ సభ్యులు అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, దండు రవికుమార్, గ్యార యాదగిరి, ఆర్కే, కుందారపు సాయి, సురేష్ ,అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఏప్రిల్ 27 న , ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సమావేశ నిమిత్తమై, బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసిన ప్రముఖులు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 18 ఏప్రిల్ 2025.

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరుగనున్న పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో, సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత , ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు పాల్గొన్నారు.వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు- మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఒడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్పర్సన్ రజినీ సాయిచంద్, నవీనాచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి టీచర్ గా మారిన కేఎల్ఆర్

మాస్టరూ మాస్టారూ... మా కేఎల్ఆర్
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మాజీ కెమిస్ట్రీ లెక్చరర్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - మరోసారి టీచర్ అవతారం ఎత్తారు. లీడ్ ఇండియా ప్రోగ్రాంతో నిరంతరం విద్యార్థులతో గడిపే కిచ్చెన్న... అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో మమేకం అయ్యారు.ఎలా చదువుతున్నారు... ఏం తింటున్నారు అంటూ చిన్నారుల నుంచి ఆరా తీశారు లక్ష్మారెడ్డి.జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేసిన కేఎల్ఆర్ . అకస్మాత్తుగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు.విద్యార్థుల సంఖ్య పెంచి మంచి పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు కిచ్చెన్నగారు సూచించారు.

## ఏప్రిల్ 27న జరిగే కార్మిక సంఘాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల శుక్రవారం అల్ ట్రెడ్ యూనియన్స్ సమావేశం పట్టణంలోని మార్క్స్ భవాన్ లో నిర్వహించినారు ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ..మే-20వ తేదీన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఇందులో భాగంగా ఏప్రిల్ 27న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవాన్ లో జరిగే కార్మిక సంఘాల జిల్లా సదస్సులో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు, టి శ్రీనివాస్, టి యు సి ఐ జాడి దేవరాజు, టి ఎన్ టి యు సి మణిరామ్ సింగ్ లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## “తులం బంగారం ఎక్కడ?”

-ప్రభుత్వాన్ని నిలదీసిన వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్ఛార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ”తులం బంగారం హామీ ఏమైంది?” అని ప్రశ్నలు గుప్పించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ,ఆ హామీని నిలబెట్టుకోవాలని మహమ్మద్ అలీ గట్టిగా డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ....”ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.ఇప్పటికైనా ప్రభుత్వానికి బుద్ధి తెచ్చుకొని హామీలను అమలు చేయాలి” అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణం చేసి తీరతాం

– బురదజల్లే ప్రయత్నం చేసినా న్యాయమే గెలిచింది
– వెల్లడించిన సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ %ఆ% శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు
ప్రజాగొంతుక: ఏప్రిల్ 18 :భీమారం




రెండు నెలల క్రితం భీమారం మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణాన్ని అడ్డుకునే లక్ష్యంగా భీమారం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన కేసును చెన్నూరు కోర్టు విచారణ అనంతరం కొట్టివేసినట్లు సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ %ఆ% శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు ప్రకటించారు. హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణమే లక్ష్యంగా చేసుకొని జడ్జి గారి తోటలో తాము ఏర్పాటు చేయనున్న 85 ఎకరాల వెంచర్లో 5 ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో ఎక్కడా కానరాని విధంగా అద్భుతమైన ఆలయ నిర్మాణం చేసి తీరతామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసమే కొంతమంది తమ వెంచరు పై తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ, తమ కస్టమర్లకు న్యాయమైన ఫ్లాట్ల అమ్మకాలు చేయాలనే మా సంకల్పమే నేడు తమను నిలబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా తమపై అసత్య ఆరోపణలు ఎదురైనప్పటికీ మా పైన మా కస్టమర్లు, ఏజెంట్లు నమ్మకం కోల్పోలేదని, వారి నమ్మకమే తమకు బలాన్ని ఇచ్చి నేడు మమ్మల్ని విజయం దిశగా నడిపించి, ఆలయ నిర్మాణం చేపట్టడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చేశాయని వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు. కొద్ది రోజుల్లోనే ఆలయ నిర్మాణాన్ని అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పూర్తి చేస్తామని అలాగే డి.టి.సి.పి అనుమతులతో వెంచర్ యొక్క అభివృద్ధి పనులు చేస్తామని తెలుపుతూ అంతవరకూ ఆలయ నిర్మాణంపై వస్తున్న అపోహలు వీడి హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి తమకు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# 1959లో 10 గ్రాముల గోల్డ్ ధర ఎంతో తెలిస్తే.?

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఒకప్పుడు మనదేశంలో పది గ్రాముల బంగారం ధర 100 రూపాయలుండేది. ఇప్పుడు అదే పది గ్రాములు లక్షకు చేరుకుంటోంది. వంద నుంచి లక్ష దాకా సాగిన బంగారం జర్నీలో ఎన్నో మలుపులు. ప్రతీ మలుపూ ఆసక్తికరమే.ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగిన బంగారం ధరలపై ఓ లుక్కేద్దాం పదండి.మీరు నమ్మేరు నమ్మకపోయేరు.. 1959లో పది గ్రాములు పసిడి ఫస్ట్‌టైమ్ 100 రూపాయలను టచ్ చేసింది. 20 ఏళ్ల తర్వాత 1979లో అదే పదిగ్రాముల బంగారం ధర వెయ్యి రూపాయలైంది. అది కాస్తా 2007 నాటికి 10వేలు అయింది. ఇలా పదింతలు పెరగడానికి పట్టిన సమయం 28 ఏళ్లు. వెయ్యి నుంచి 10వేలు పెరగడానికి దాదాపు మూడు దశాబ్దాలు తీసుకున్న కనకం.. 40వేల రూపాయలు పెరగడానికి జస్ట్ నాలుగంటే నాలుగే ఏళ్లు తీసుకుంది. 2021లో తులం బంగారం 50వేలుంటే.. ఈ ఏడాది ఏకంగా 90వేలు దాటింది.గోల్డ్ రేట్ వంద నుంచి వెయ్యి రూపాయలు పెరగడానికి 20 ఏళ్లు పట్టింది. వెయ్యి నుంచి 10వేల రూపాయలకు పెరగడానికి ఏకంగా 28 ఏళ్లు తీసుకుంది. అదే తులం బంగారం 10వేల నుంచి 50వేల రూపాయలను టచ్ చేయడానికి జస్ట్ 14 ఏళ్లు మాత్రమే పట్టింది. జాగ్రత్తగా గమనిస్తే.. 10వేలు ఎప్పుడైతే దాటిందో అప్పటి నుంచి బంగారం పరుగులు మొదలయ్యాయి. ఈ 14 ఏళ్ల పీరియడ్‌లోనే.. ప్రపంచంలో అత్యంత విలువైన మెటల్‌గా ఉన్న ప్లాటినంను కూడా క్రాస్ చేసి.. దాన్ని తొక్కుకుంటూ పైకి ఎగబాగింది గోల్డ్. అప్పటి వరకు అత్యధిక ధర పలికి.. మెటల్స్‌లో రారాజుగా బతికిన ప్లాటినం.. బంగారం దూకుడును తట్టుకోలేకపోయింది. ఇక 50వేలు దాటిన తరువాత పట్టపగ్గాలేవ్. నాలుగేళ్లు తిరిగే సరికి.. 90వేలకు వెళ్లి కూర్చుంది. 2025లో ప్రస్తుతం 98 వేల మార్క్‌ను దాటేసింది. ఈ ఏడాది చివరికల్లా లక్ష దాటి.. ఏకంగా లక్షా పాతిక వేలకు చేరుతుందన్నది తాజా అంచనా.

# ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపిన హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్.

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్




తమ మీద నమ్మకం ఉంచి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతను అప్పగించి మరింతా బాధ్యతను ఇచ్చిన నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మా నుంచి మరియు బురుగడ్డా గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అన్నారు హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామం నుండి రెండు సార్లు తాను మరియు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ సర్పంచ్ భాధ్యతలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి చేసినా విషయం తెలిసిందేనన్నారు తమకు అప్పగించిన బాధ్యతలను పార్టీ కార్యకర్తలతో మరియు మతోటి పాలక వర్గంతో అన్నివిధాల సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి మా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి నమ్మకాన్ని కాపాడుతూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీనీ ముందుకు తీసుకుపోతమన్నారు. తమకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గ్రామాల సన్నాహక సమావేశాలు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 18 ఏప్రిల్ 2025.

నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, తేదీ 19-04-2025 రోజున,బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గ్రామాల సన్నాహక సమావేశాలు.



తేదీ:- 19-04-2025. చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల పర్యటన వివరాలు:

1) లింగమీనాబాద్,పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయం కు ఉదయం 8:30.గంటలకు రాగలరు.

2) ఉమ్మడి బాపునగర్, కందిగడ్డ తండ,శంకరం తండ, గ్రామపంచాయతీకి, 9:30.గంటలకు రాగలరు.

3) లింగగిరి ,తోపనగడ్డ తండ, 10:30.గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం కి రాగలరు.

బిఈ సన్నాహక సమావేశాలలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామ కమిటీలు,పాల్గొనగలరని మనవి.

ఇట్లు.
మీ బాల్నే వెంకన్న.
మండల బాధ్యులు, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు.

# ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

-41వ డివిజన్ లో వాల్ పోస్టర్లు అంటించిన సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకి ప్రజలు,అభిమానులు,బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రగతి కోసం కెసిఆర్ 25వ రజతోత్సవ సభ వరంగల్ లో నిర్వహించడం జరుగుతుందని అని పిలుపునిచ్చినారు.అనంతరం మహమ్మద్ అలీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజలు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు లోని 41వ డివిజన్లో వార్డులలో వాల్ పోస్టర్లను అంటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ పోటీలు

ఈనెల 25 నుంచి కబడ్డీ టోర్నమెంట్ తాండూర్ సీఐ కుమారస్వామి
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)




తాండూర్ మండలం శుక్రవారం సీఐ కుమారస్వామి తన కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు . బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చన్నారు . మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఈనెల 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు . యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చన్నారు . ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో తాండూర్ మాదారం కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్ సౌజన్య గంగారాములు పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది పైగా పనిచేస్తున్నారు... దత్తు నాయక్

– బిఓసి రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ. దత్తు నాయక్ పిలుపు
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి 4వ మహాసభలు ఏప్రిల్ 21 ,22 నా శంషాబాద్ రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్య కే రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి. కోటేష్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో లేబర్ అడ్డా దగ్గర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి . దత్తు నాయక్ హాజరై వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు నిర్మాణా రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నాయకత్వన నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని దీనివలన నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న రూ 36 వేల కోట్లను ఇతర కార్మికుల సంక్షేమానికి మళ్ళించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది అన్నారు ఈ నెల 21వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ గోడపత్రిక ఆవి ష్కరణలో శ్రీశైలం, మోహన్, శంకర్, శివ, బన్సీలాల్, దివాకర్, చంద్రయ్య తదితరు కార్మికులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 18)





అంతర్జాతీయ అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఉన్న చారిత్రాత్మక కట్టడాలైన వేల్పుగొండ తుంబురేశ్వర స్వామి ఆలయం వెల్దుర్తి కాకతీయ కళాతోరణం కొంటూరు మసీద్ సిఎస్ఐ చర్చ్ లాంటి ఎన్నో అద్భుతమైన పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ముఖ్యంగా కాలగర్భంలో కలిసిపోబోతున్న అత్యద్భుతమైన శిల్ప సంపద మన మెదక్ జిల్లాలో వెల్దుర్తి టేక్మాలు వేల్పుగొండ మదూరు తదితర గ్రామాల్లో ఉన్నాయని అలాంటి శిల్పాలను కాపాడుకోవాల్సిన, తర్వాత తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదని పాత జిల్లాలో ఉన్నట్టు మన కొత్త మెదక్ జిల్లాలో కూడా ఒక మ్యూజియం ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం చాలా గ్రామాల్లో పడి ఉన్న ఆదరణ నోచుకోలేక లేని పురాతనమైన శిల్పాలను అదే ఊరిలో లేదా మెదక్ పట్టణంలోనైనా ఒక మ్యూజియం ఏర్పాటు చేసుకోవాలని దాని ద్వారానైనా తర్వాత తరాలకు ఆ గ్రామాల చరిత్ర మన మెదక్ జిల్లా చరిత్ర తెలుస్తుందని ఇంకా పాడు బడుతున్న పురాతన కట్టడాలను కాపాడుకోవాలని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు సంతోష్ తెలిపారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సమావేశానికి గ్రామ, గ్రామాల నుండి తరలిరావాలి - చెన్నారావుపేట మండల బి ఆర్ ఎస్ నాయకులు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 18 ఏప్రిల్ 2025.
నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు,





బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఉత్సాహంగా గ్రామా గ్రామాల నుండి కదలి రావాలని .బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోరారు.చెన్నారావుపేట మండలం లోని పలు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి,వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు.ఈ సందర్భంగా మండల బాధ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న గారు మాట్లాడుతూ,ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి దిశా, నిర్దేశం చేశారు. లిఅధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అనీ అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాలు సమీక్షించారు. ఉమ్మడి పాపయ్యపేట,(ధర్మ తండ), అమృ తండ)బోజ్వేరు,(పుల్లయ్యపోడుతండ)ఎల్లయ్యగడెం,చెరువుకొమ్ము తండ,16 చింతల్ తండ,బోడ మాణిక్యం తండ మరియు గ్రామ గ్రామాల నుండి తరలిరావాలన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మండల సీనియర్ నాయకులు బోడ బద్దు నాయక్ ,మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడే పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం..

వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి ..
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాజు యాదవ్

వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్ లలో శనివారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 09:30 గంటల నుండి 11:00 వరకు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది.వీణవంక,నర్సింగాపూర్,లస్మక్కపల్లి,రెడ్డిపల్లి,బ్రాహ్మణపల్లి,శ్రీరాముల పేట,కొత్తపల్లి,అచ్చంపల్లి కొండపాక,హిమ్మత్ నగర్,పోతిరెడ్డిపల్లిగ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించగలరని, వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వం లో రైతుకు ఎలాంటి ఆపద రానివ్వం - ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 18 ఏప్రిల్ 2025.



శుక్రవారం రోజున ,నెక్కొండ మండలం, గోట్ల కొండ గ్రామంలో గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ...,రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ,వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని,ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరి తగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్లు ,అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రజల క్షేమం కోసమే ప్రాణత్యాగం

భక్తి శ్రద్దల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్మల మాత చర్చి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 18) సూర్యాపేట:



ప్రపంచ మానవాళి శ్రేయస్సు కొరకే ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని నిర్మల మాతా పుణ్యక్షేత్రం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పసల మరియన్న అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల మాత చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిసి ఉండాలని ఏసుప్రభువు కాంక్షించినట్లు తెలిపారు. తాను సిలువపై మరణం పొంది ప్రజలను పాపముల నుండి విముక్తులను చేశారని కొనియాడారు. తాను ఏ నేరం చేయకున్నా, తనకు అన్యాయంగా సిలువ శిక్ష వేసిన సంతోషంగా భరించిన మానవాళి శ్రేయసు కోరుకున్న గొప్ప భగవానుడు క్రీస్తు ప్రభువు అని కొనియాడారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు జీసస్ వేషధారణ, స్లీవతో నిర్మల మాత దేవాలయం నుండి, అంబేద్కర్ బొమ్మ శంకర్ విలాస్ సెంటర్ కొత్త బస్టాండ్ మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటూ నిర్మల హాస్పిటల్ లోని కల్వరి కొండ వద్దకు చేరుకొని యేసు శిలువ దారికి సిలువ ఘట్టం కార్యక్రమం నిర్వహించారు. జీసస్ గా రేఖల ఆల్ ఫోన్స్, భరబ్బాగా రేఖల వినయ్, ఫిలాతుగా పల్లె ప్రకాష్, పరిశయులుగా పల్లా చక్రధర్, బటులుగా పాము శెట్టి బాలశౌరి, మాదాను మిల్కీ రాజ్, గోపి కిరణ్, గాబ్రియేలు పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బాల జాన్, నిర్మల మాత దేవాలయ కౌన్సిల్ సభ్యులు మర్రెడ్డి వల్ల మల్ల బాలస్వామి, నాగటి ఏసుదాసు, పాండురంగీ బాలరాజు బందా శ్యామ్, పట్టేటి బాలశౌరి, పిండిగా అజయ్, నిర్మల సిస్టర్స్,ఏవీఎం సిస్టర్స్, నిర్మల మాత గాయక బృందం,మరియన్న, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డ్యాగం శివాజీ జన్మదినవేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ గారి జన్మదిన వేడుకలుదుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు చేసిన ప్రాణ త్యాగం మానవాళికి రక్షణ భాగ్యం

శాంతి సందేశం అందించిన ఫాదర్ సెభాస్టియన్
ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



,నేలకొండపల్లి నేలకొండపల్లి విచారణ గురువులు ఫాదర్ పాలేపు సెభాస్టియన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పరిశుద్ధ సిలువ మార్గాన్ని క్రైస్తవ విశ్వాసులు అత్యంత భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. క్రీస్తు భగవానుడు శరీర దారియై పరలోకం నుండి భువికి దిగివచ్చి సర్వ మానవాళి చేసిన పాపముల నిమిత్తమై సిలువలో తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన ఈ పవిత్ర రోజును ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులు జరుపుకుంటారు. పట్టణంలోని పాత బస్ స్టేషన్ వద్ద గల రోమన్ క్యాథలిక్ చర్చ్ ఆర్ సి ఎం నుండి ప్రారంభమైన శిలువ యాత్ర పొట్టి శ్రీరాములు సెంటర్ మీదగా పట్టణములోని పురవీధుల గుండా విశ్వాసంతో కొనసాగింది.భారమైన సిలువను మొసుకుంటూ యేసు క్రీస్తు ఆ కపాలా కొండకు వెళ్ళుటలో పొందిన శ్రమలకు గుర్తుగా ఆయన భక్తులు కూడా సిలువను మోస్తూ క్రీస్తుకు సాక్షిగా ఉండే ప్రయత్నం చేశారు.విచారణ వ్యాప్తంగా మాల ధరించుకున్న దీక్షా పరులతో పాటుగా వివిధ గ్రామాల నుండి వొచ్చిన భక్తులతో క్రీస్తు నామం పుర వీధుల్లో మారు మోగింది.ఉదయం 9 గంటలకు ప్రారంభించిన సిలువ మార్గం మూడు గంటలు నిరంతరం గా కొనసాగింది. సిలువ యాత్రను పూర్తిచేసుకొని దేవాలయం లోనికి వొచ్చిన భక్తులకు ఫాదర్ సెభాస్టియన్ శాంతి సందేశాన్ని అందించారు.యేసు క్రీస్తు చేసిన ప్రాణ త్యాగం సమస్త మానవాళికి రక్షణ భాగ్యం అని ప్రతీ ఒక్కరు క్రీస్తును పోలి నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ మిక్కిలి జోషేప్,ప్రసాద్ లతో పాటు పెద్దలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లన్న గుడి నిర్మాణానికి 50,000 విరాళం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సామాజికవేత్త , కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జంగిటివిద్యనాథ్ పలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తూ , దైవభక్తితో గుడి నిర్మాణాలకు విరాళలు అందిస్తున్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పడమటి కేశవాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లన్న గుడికి 50 వేల రూపాయల విరాళం గా అందించారు. ఈ సందర్భంగా దైవభక్తి చాటుకున్న జంగిటి విద్యనాథ్ కు ఆ గుడి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ దేవుడు ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల సోములు యాదవ్ , చల్ల సంతోష్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి , శేరి నర్సయ్య ,నరసింహ యాదవ్, ఎర్రోళ్ల శివ యాదవ్. తుప్పుడు రాములు యాదవ్,తుప్పుడు బాలయ్య యాదవ్,సింగరి రాజయ్య యాదవ్,ముదొల్ల బాలమల్లు యాదవ్. రాజు యాదవ్. యాదవ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో పిడుగుపాటు....

# పిడుగుపాటుకు రైతులకు గాయాలు....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట





మండలం ,ఆలింపురం గ్రామంలో ఐకెపి సెంటర్లో పిడుగుపాటుకు 12 మందికి గాయాలు అయ్యాయి అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా గాలి దుమారం , రావడంతో రైతులందరూ వడ్ల పైన పరదలు కప్పి ఐకెపి సెంటర్ లో అందరూ నిలబడడంతో ఒక్కసారిగా పిడుగు పడింది. అందరికీ గాయలవడంతో వెంటనే 108 వాహనాల్లో జనగామ ఏరియా ఆసుపత్రికి రైతులను తరలించారు. విషయం తెలిసిన వెంటనే బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి జనగామ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిగా వెళ్లి రైతులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి మెరుగైన చికిత్స , వారికి సహాయం అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల నాయకులు జిల్లా సందీప్, హరికృష్ణ, కర్రే నరేష్ తదితరులు ఉన్నారు.

# కొండగట్టులో మరుగున పడ్డ మరుగుదొడ్లకు మోక్షం ఎప్పుడో...?

**-వేలాది భక్తుల అవసరాలను విస్మరిస్తున్న పాలకులు.!**

**జాతీయ మానవ హక్కుల కమిటీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్..**



ప్రజా గొంతుక /మల్యాల పవిత్ర కు ప్రతీకగా నిలిచినమల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం రోజూ వేలాది భక్తులు వస్తుంటారు.దిగువ కొండగట్టు లొ వారికోసం నిర్మించబడిన మరుగుదొడ్లు మాత్రం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ప్రభుత్వ ఖర్చుతో 15 ఏళ్ల క్రితం దిగువ కొండగట్టు లొ నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ఇప్పుడు శ్మశాన నిశ్శబ్దంలో మూతపడి ఉంది. శుభ్రత లేదంటే వాడకంలో ఉండటం ఎలా?ఇది భక్తుల పుణ్యక్షేత్రమా? లేక పాలకుల నిర్లక్ష్యానికి ముద్దుబిడ్డలా? అనే ప్రశ్న ప్రతి భక్తుని మనసులో ఊసులేస్తోంది.లిప్రభుత్వం నిర్మించింది... కానీ పాలన ఎవరెవరి చేతుల్లో.? ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ సౌకర్యాన్ని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చూడాల్సిన వారు ఎవరూ పట్టించుకోలేదు. నిర్వహణ బాధ్యత ఎవరిది? ప్రజాధనాన్ని వృథా చేయడమే పాలకుల పని అయిందా?మూత్ర విసర్జనకూ చోటు లేదు... దేవాలయం పూర్ణంగా సందర్శకులతో కిటకిటలాడుతోంది, కానీ శౌచాలయం మాత్రం మూతపడ్డ గుడిలా ఉంది..!అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు.భగవంతుడిని దర్శించడం పుణ్యం, కానీ మూత్ర విసర్జన కోసం మడులి తిరగడం అవమానం అంటున్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ ఆవేదనతో...!ఇకనైనా అధికారులు మేల్కొనాలి. మూతపడిన మరుగుదొడ్లని వెంటనే మరమ్మతు చేసి భక్తుల వినియోగానికి అందుబాటులోకి తేవాలి. భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కూడా భక్తిసేవే అన్న విషయాన్ని పాలకులు మరవకూడదు.ప్రజా ధనంతో నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ ఎవరి బాధ్యత?15 ఏళ్లుగా పట్టించుకోకుండా వదిలేయడమే పాలనా?భక్తుల అవసరాలను విస్మరించడం ప్రజాసేవ ఎలా అవుతుంది.కొండగట్టు కీర్తికి మచ్చ తెస్తున్న ఈ నిర్లక్ష్యం పట్ల ఎవరైనా బాధ్యత వహిస్తారా? లేక ఈ ప్రశ్నలూ గాలిలో కలిసిపోయే లెక్కలా?....

# జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డితో కలిసి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 18 ప్రజా గొంతుక : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శుక్రవారం మియాపూర్ లోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువులను,చందానగర్ డివిజన్ లోని రేగుల కుంట చెరువు,మసీదు బండ లో గల కుడికుంట చెరువులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువులకు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం చేస్తున్నామని తెలిపారు.కుడి కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించమని చెరువును తర్వలోనే సుందరీకరిస్తామని అన్నారు. కాలనీ వాసులు కూడా సహకరించి చెరువుల వద్ద చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపనపల్లిలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం....

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 18 (ప్రజాగొంతుక) : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్ నాయకత్వంలో గోపనపల్లిలోని మంజీరా డైమండ్ హైట్స్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. గావ్ ఛలో %-% బస్తీ ఛలో కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిసరాలను శుభ్రపరిచి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపడం, వారి అభివృద్ధికి తోడ్పడడం మా బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరిందన్నారు.ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, రంజిత్ పూరి, హనుమంత్ నాయక్, కిషన్ గౌలి, ప్రభాకర్, తిరుపతి, రాజు, గోవింద, మహేష్ , వరలక్ష్మి ధీరజ్, మంజీర డైమండ్ హైట్స్ వాసులు అతుల్ పీఎల్ రావు, సుమంత్, అర్జున్, వరప్రసాద్, మదన్, క్రాంతి, రఘు, ఉదయలక్ష్మి, శశి, ప్రియ, తులసి, హేమ, శ్రీలక్ష్మి, రజినీ, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 18 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా న్యూ జెర్సీ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి నీలిమ రాజు తన ప్రదర్శనలో కృష్ణ పంచకం, నారాయణీయం, వీక్షేదా దేవ దేవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంచలన స్కూల్ అఫ్ డాన్స్ నాట్య గురువు పద్మ కళ్యాణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహనం, గంధము పూయరుగా, జనుత శబదం, చిన్న వినాయక కౌతం, జయ జయ దుర్గే, నీల మేఘ శరీర, దశావతారం అంశాలను కృతిక, కుందన, శాన్విక , శ్రీలత, సహస్ర, వన్య, నేత్ర, ఉష శ్రీ, సాహితి , ఆశ్రిత, చక్రికా, రిధి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పేదింటి ఆడపడుచుల పెండ్లిండ్లకు పెద్దన్నగా సీఎం రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 18 (ప్రజాగొంతుక) : కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా 193 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1,93,22,388 ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ , భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావులతో కలిసి చెక్కుల రూపేణా %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ కార్యక్రమంలో %=×% శ్రీనివాస్ , మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో